

2735 క్యూసెక్కుల వరద

సోమశిల: జలాశయానికి 2,735 క్యూసెక్కుల వంతున వరద వస్తోంది. శుక్రవారం సాయంత్రానికి 9.984 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దిగువకు 210 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.74,030
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.6,720
3 శాతం జీఎస్టీతో	రూ.6,922
నవర (8 గ్రా)	రూ.55,376



బ్రహ్మోత్సవాలకు రారండి

నర్రవాడ వెంగమాంబ బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. మెట్ట ప్రాంతం ఆరాధ్య దేవత వెంగమాంబ పేరంటాలు. ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి. 8లో..

న్యూస్‌రీల్

జాబ్‌మేళాకు 23 మంది ఎంపిక



జాబ్‌మేళాలో పాల్గొన్న అభ్యర్థులు

నెల్లూరు (మినీబైపాస్): జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో శుక్రవారం జరిగిన జాబ్‌మేళాకు పలువురు నిరుద్యోగులు హాజరయ్యారు. మొత్తం ఐదు కంపెనీలు పాల్గొని అర్హులైన వారిని ఎంపిక చేశాయి. టాటా ఏఐఏజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఇద్దరు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నలుగురు, సంగీత మొబైల్స్ ఇద్దరు, ఎస్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్ 11 మంది, ఈఐఎంఎంఎస్ నలుగురు చొప్పున మొత్తం 23 మందిని ఆయా కంపెనీలు ఎంపిక చేసుకున్నాయి. ఎంపికైన వారికి జిల్లా ఉపాధి కల్పనాధికారి కేవీ రామాంజనేయులు నియామక పత్రాలను అందజేశారు.

648 పొగాకు సూర బేళ్ల విక్రయం

మర్రిపాడు: మండలంలోని డీసీపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శుక్రవారం 648 పొగాకు సూర బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వేలంలో 659 బేళ్లు రాగా వాటిలో 648 బేళ్లను విక్రయించామన్నారు. మిగిలిన వాటిని వివిధ కారణాలతో తిరస్కరించినట్లు తెలిపారు. వేలంలో 78,872 కిలోల పొగాకు సూరను విక్రయించగా రూ.79,28,601 వ్యాపారం జరిగింది. వేలంలో 9 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

28 నుంచి జిల్లా క్యారమ్స్ ర్యాంకింగ్ పోటీలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరు జిల్లా క్యారమ్స్ ర్యాంకింగ్ టోర్నమెంట్–2024ను ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ శ్రీమన్నారాయణ, శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పాదల కూరురోడ్డులో ఉన్న నెల్లూరు క్లబ్‌లో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. క్లబ్ సభ్యులకు సైతం ప్రత్యేక పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. పాల్గొనదలచిన వారు ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ఫోన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 94933 64955, 98854 65998 సంప్రదించాలని సూచించారు.

మాలకొండ హుండీ ఆదాయం రూ.1.25 కోట్లు



హుండీలు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

వలేటివారిపాళెం: మండలంలోని మాలకొండలో కొలువైన మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి 12 వారాల్లో 34 హుండీల ద్వారా వచ్చిన కానుకలను శుక్రవారం లెక్కింపు చేశారు. మొత్తం రూ.1,25,69,286 వచ్చినట్లు ఆలయ ఈఓ కేవీ శ్రీనివాసరావు తెలిపారు. బంగారం 271 గ్రాములు, వెండి 2.030 కేజీలు వచ్చినట్లు తెలిపారు. విదేశీ కరెన్సీలో భాగంగా 250 యూఎస్ఏ డాలర్లు, నిప్పో గిన్కో 2000 ఏన్ (జపనిస్ కరెన్సీ), యుఏఈ 200 దిరమ్స్, సింగపూర్ 12 డాలర్లు, 20 యూరోస్, బుటాన్ కరెన్సీ 1 గుల్ట్రమ్, ఇంగ్లాండ్ 200 పౌండ్స్ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో కందుకూరు ఆలయాల కార్యనిర్వహణాధికారులు వై. బైరాగి, రవీంద్రనాథ్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చుంచులూరు వాసికి కెనడాలో అరుదైన గౌరవం



వెంకట వేమన సురేష్

మర్రిపాడు: మండలంలోని చుంచులూరుకు చెందిన వేమన వెంకటసురేష్‌కు కెనడాలో అరుదైన గౌరవం లభించింది. కెనడాలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన వర్సిటీల్లో ఒకటైన అల్బర్టా యూనివర్సిటీ గౌరవ గవర్నర్‌గా అక్కడి ప్రభుత్వం నియమించింది. వెంకటసురేష్ ప్రస్తుతం ఆ దేశంలో టెక్నికల్ హైస్పీడ్ రైల్ ప్రాజెక్ట్ వైస్ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 10వ తరగతి వరకు మండలంలోని చుంచులూరు ప్రభుత్వ పాఠశాలలో చదివారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తికి కెనడా దేశంలో అరుదైన గౌరవం లభించడంతో గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఇది తమ పాఠశాలకు గౌవరంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు అభివర్ణించారు.

అమ్మో.. వేసక్టమీ మాకొద్దు

'మేం మగమహారాజులం.. మగధీరులం.. అంటూ' ఆధిపత్యం ప్రదర్శించే పురుషులు వేసక్టమీకి వెనుకడుగులు వేస్తున్నారు. కుటుంబ నియంత్రణ (వేసక్టమీ, ట్యూబెక్టమీ)లో దంపతులు ఇద్దరికీ బాధ్యత ఉంటుంది. అయితే ఈ శస్త్రచికిత్స కేవలం మహిళలే చేయించుకోవాలనే దృక్పథంతో వారు తమ హక్కులు కోల్పోతున్నారని అభ్యుదయవాదులు అభిప్రాయపడుతున్నారు. మూఢ నమ్మకాలు, భయం పురుషులను వీడడం లేదు. వేసక్టమీపై అవగాహన కల్పించడంలో వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం విఫలమవుతోంది. ప్రచార సాధనాల ద్వారా ఆశించిన ప్రయోజనాన్ని సాధించలేకపోతుంది.

- మగధీరులు వెనుకడుగులు
- మూడేళ్లలో శస్త్రచికిత్స చేయించుకున్న తండ్రులు 21 మందే
- అమ్మకు తప్పని కడుపుకోత



సీతారామపురం: జిల్లాలో కుటుంబ నియంత్రణ (వేసక్టమీ) శస్త్ర చికిత్సకు పురుషులు ముందుకు రావడం లేదు. వేసక్టమీపై అపోహలు ఉండడంతో చాలా మంది వెనుకంజ వేస్తున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ బాధ్యత ఆడవారిదేనని భావిస్తున్నారు. కుటుంబ నియంత్రణలో దంపతులది సమాన బాధ్యత అయినప్పటికీ వైద్యారోగ్యశాఖ ఆ దిశగా ప్రచారం చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తూ ముందు వరుసలో నిలబడుతున్నారు. అయితే సంతానం కనడం, కు.ని. ఆపరేషన్లతో మహిళలు తమ ఆరోగ్యాన్ని పూర్తిస్థాయిలో పణంగా పెట్టాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయి. వైద్యంలో ఆధునికత పెరిగింది. గతంలో మాదిరిగా కోతల్లేకుండా కేవలం బటన్‌హోల్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నారు. ఇక మగాళ్లకు అయితే ఇంజెక్షన్లు కూడా అందుబాటులోకి వచ్చాయి.

మహిళలకు తప్పని కడుపు కోత

సంతానం, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లతో మహిళలకు కడుపుకోత తప్పడం లేదు. గత మూడేళ్లలో జిల్లాలో నమోదైన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా వేలాది కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరుగుతున్నా.. వీటిలో మహిళలే అధికంగా ఉన్నారు. మూడేళ్లలో కేవలం 21 మంది పురుషులు మాత్రమే కుటుంబ నియంత్రణ (వేసక్టమీ) ఆపరేషన్లు చేయించుకున్నారు. ఏడాది మొత్తంలో ఆపరేషన్లు చేయించుకుంటున్న పురుషుల సంఖ్య కనీసం పది లోపు కూడా ఉండడం లేదు. జిల్లాలో 2021–22లో నలుగురు, 22–23లో 9 మంది, 23–24 సంవత్సరంలో 8 మంది పురుషులు మాత్రమే కు.ని ఆపరేషన్లు చేయించుకున్నట్లు వైద్యాధికార వర్గాలు చెబుతున్నాయి. వేసక్టమీ ఆపరేషన్ చేయించుకున్న వారికి ప్రభుత్వం రూ.1100 నజరానా ప్రకటించినప్పటికీ పురుషులు ముందుకు రావడం లేదు. కొన్నేళ్లుగా ఇదే తంతు కొనసాగుతున్నా వేసక్టమీ ఆపరేషన్ల విషయంలో మగవారికి అవగాహన కల్పించడంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు సరైన చొరవ చూపలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆడవారే చేయించుకోవాలనే ధోరణి

కు.ని ఆపరేషన్లు ఆడవారే చేయించుకోవాలనే భావన నేటి ఆధునిక సమాజంలోనూ కొనసాగుతోంది. మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళుతూ సంపాదనతో మగవారితో పోటీ పడుతూ ఇంటి ఎదుగుదలకు తమవంతు కృషి చేస్తున్నారు. అక్కడ మాత్రం మహిళలను గొప్పగా చూసే మగవారు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల దగ్గరికి వచ్చే సరికి అది వాళ్ల బాధ్యతే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మగవారికి చేసే శస్త్రచికిత్స సులువుగా ఉంటాయని తెలిసినా ఎవరూ ముందుకు రావడం లేదని వైద్యులు పేర్కొంటున్నారు. చదువుకున్న పురుషులు సైతం వేసక్టమీ ఆపరేషన్లపై ఆసక్తి చూపడం లేదు. మగవారు కు.ని ఆపరేషన్లు చేయించుకుంటే పలు రకాల సమస్యలు వస్తాయనే మూఢనమ్మకం జనాల్లో పేరుకుపోయింది. ప్రభుత్వాలు ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా వేసక్టమీ ఆపరేషన్లపై అవగాహన కల్పించడంలో వైద్యాధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు లేకపోలేదు.

సిజేరియన్‌తో కలిపి చేస్తున్నారు

ప్రస్తుత కాలంలో చాలా మంది ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలతో సరిపెట్టుకుంటున్నారు. కాన్పు కోసం వెళ్లిన సమయంలో ఇక పిల్లలు వద్దనుకోగానే సిజేరియన్‌తో పాటుగా కు.ని ఆపరేషన్ చేస్తున్నారు. వైద్యులు ఎక్కువ మంది సాధారణ కాన్పుల కోసం వేచి చూడకుండా సిజేరియన్ కాన్పులు చేస్తూ పనిలో పనిగా ట్యూబెక్టమీ ఆపరేషన్లు చేస్తున్నారు. కొంత మంది సాధారణ కాన్పు జరిగినా మహిళలనే కు.ని ఆపరేషన్ చేయించుకోవాలని చెబుతున్నారే తప్ప పురుషులు వేసక్టమీ చేయించుకోవడానికి ఏమాత్రం ముందుకు రావడం లేదు.

వేసక్టమీ ఆపరేషన్లే సులువు



కుటుంబ నియంత్రణకు మహిళలు చేయించుకునే ట్యూబెక్టమీ ఆపరేషన్ల కంటే పురుషులు చేయించుకునే వేసక్టమీ ఆపరేషన్లు చాలా సులువుగా చేయొచ్చు. కేవలం 3–5 నిమిషాల వ్యవధిలోనే ఆపరేషన్ చేస్తారు. కు.ని ఆపరేషన్ చేయించుకునే పురుషులు ఒకరోజు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుంది. అదే స్త్రీలు ఆపరేషన్ చేయించుకుంటే వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలి. పురుషుల వారం రోజులు బరువులు ఎత్తకూడదు. వారం రోజుల తర్వాత శృంగారంలో కూడా పాల్గొనవచ్చు. ఎలాంటి భయాలు, అపోహలు లేకుండా పురుషులు వేసక్టమీ ఆపరేషన్ చేయించుకునేందుకు ముందుకు రావాలి.

– డాక్టర్ మాశిలామణి, విశ్రాంత డీఎంహెచ్‌ఓ

అంతుచిక్కని అటవీశాఖ ఆంతర్యం

- చిరుత దాడిలో మేక మృతి
- మొదట పెద్దపులి.. తర్వాత చిరుతగా అనుమానం
- సాయంత్రానికి కుక్క దాడి అంటూ అటవీ అధికారుల ప్రకటన
- పెద్ద పులి, చిరుతలు ఉన్నాయంటూనే.. కాదంటున్న అటవీశాఖ
- మరో వైపు అటవీ ప్రాంతం వైపు వెళ్లొద్దని హెచ్చరికలు



మేక కళేబరాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఫారెస్ట్ అధికారులు



చిరుత పాదముద్రలు పరిశీలిస్తున్న అధికారులు

ఉదయగిరి: ఉదయగిరిలోని వ్యవసాయ కళాశాల సమీపంలో చిరుత దాడిలో మేక మృతి చెందినట్లు శుక్రవారం ఉదయం గుర్తించారు. ఉదయగిరి దళితవాడకు చెందిన దివానాబాబు తనకున్న మేకలను ప్రతి రోజూ ఫారెస్ట్ నర్సరీ సమీపంలో ఉన్న అడవికి మేత కోసం తోలుకెళుతుంటాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం తన మేకలను అటవీ ప్రాంతానికి తోలుకెళ్లి మేపుకుని సాయంత్రానికి ఇంటికొచ్చాడు. అయితే మేకల మందలో ఒక మేక తప్పిపోయినట్లుగా గుర్తించి, ఆ రాత్రి చీకటి పడే వరకు అటవీ ప్రాంతంలో గాలించినా కనిపించలేదు. శుక్రవారం ఉదయం మేకలను మేత కోసం అదే ప్రాంతానికి తోలుకెళ్లాడు. ఆ ప్రాంతంలో మృతి చెందిన మేక కళేబరాన్ని గుర్తించి ఫారెస్ట్, స్థానిక పోలీసులకు సమాచారమిచ్చాడు. ఉదయం 11 గంటల సమయంలో ఉదయగిరి సీఐ వి.గిరిబాబు, ఫారెస్ట్ డీఆర్వోలు ప్రసాద్, చినవెంకటయ్య మేక మృతి చెందిన ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మేక సమీపంలో అడుగులు పరిశీలించి పెద్ద పులి దాడిగా అనుమానించారు. ఆ తర్వాత పూర్తి స్థాయిలో మిగతా అడుగులు కూడా పరిశీలించి తర్వాత చిరుత పులిగా భావించారు. సాయంత్రం ఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉమామహేశ్వరరెడ్డి జంతువుల అడుగులు తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. కుక్క దాడితో మేక మృతి చెందినట్లుగా ప్రకటించారు. ఇటీవల మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లిలో ఓ కారును పెద్దపులి ఢీకొన్న ఘటన మరువకముందే అదే అడవి శ్రేణుల్లో భాగమైన ఉదయగిరి ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

'తాతా.. పెద్ద పులి'.. కథ కాదు కదా?

అటవీశాఖ అధికారుల తీరుచూస్తుంటే.. 'తాతా.. పెద్ద పులి' కథ మాదిరిగా కాదుకాదా? అని అటవీ పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే అటవీశాఖ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే పులి, చిరుత కాదంటూ కొట్టిపారేయడాన్ని ప్రజలు ఖండిస్తున్నారు. మేక మృత్యువాత పడిన తీరును నిశితంగా పరిశీలిస్తే అది కుక్క దాడి కాదని జీవాల కాపరులు చెబుతున్నారు. శరీరాన్ని చీల్చిన దృశ్యాలు గమనిస్తే చిరుత దాడేనని వారు అంటున్నారు. ఇదే ప్రాంతంలో రెండు, మూడేళ్ల క్రితం పలు జీవాలు చిరుతల దాడిలో మృతి చెందిన ఘటనలు వారు గుర్తుచేసుకున్నారు. అయితే ఫారెస్ట్ అధికారులు వాస్తవ పరిస్థితులు పూర్తిగా నిర్ధారించుకోకముందే కుక్కల దాడిగా అభివర్ణించడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మేక మృతి చెందిన ప్రాంతంలో ఉన్న పాద ముద్రలను సేకరించి లేబొరేటరీకి పంపి ఒక నిర్ధారణకు రావాల్సిన ఫారెస్ట్ అధికారులు ఈ విషయాన్ని తేలిగ్గా కుక్క దాడిగా కొట్టేయడంపై పలువురు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా స్థానిక అటవీశాఖాధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి అక్కడి కాలి ముద్రలు పరిశీలించి పెద్ద పులిగా చెప్పారు. ఆ తర్వాత చిరుత అయి ఉంటుందని నిర్ధారణకు వచ్చారు. అయితే సాయంత్రానికి మరో అధికారి వచ్చి ఆ రెండు కాదని.. కేవలం కుక్కలే దాడి అంటూ చెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కానీ శ్రీశైలం నలమల నుంచి శేషాచలం వరకు ఉన్న అడవుల్లో పెద్దపులి సంచరిస్తున్నట్టు గత ఏడాదే నిర్ధారించినట్లు చెబుతున్న అటవీశాఖాధికారులు ఇటీవల మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లి వద్ద కారును పెద్దపులి ఢీకొందని ప్రచారం జరిగితే.. అది పెద్ద పులికాదు అంటూ అటవీశాఖాధికారులు ప్రకటించారు. కారు ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఉన్న పులి పాదముద్రలు, గతంలో తాము సేకరించిన పెద్దపులి పాదముద్రలు ఒకటి కాదంటూనే.. మరో వైపు ఈ ప్రాంతంలో పెద్ద పులి, చిరుతలు, ఇతర వన్య మృగాలు సంచరిస్తున్నాయంటున్నారు. అదే సమయంలో అటవీ ప్రాంతం వైపు స్థానిక ప్రజలను వెళ్లొద్దని హెచ్చరికలు చేస్తున్నారు. తాజాగా ఉదయగిరి వ్యవసాయ కళాశాల సమీపంలో అటవీ ప్రాంతంలో మేకను చంపింది కూడా పెద్ద పులి, చిరుత కాదంటూ చెప్పడంపై సర్వత్రా అనుమానాలు ఏర్పడుతున్నాయి.

ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం

- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి
- మాజీ ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీ, ఇన్‌చార్జ్‌లతో సమావేశం



మాట్లాడుతున్న గోవర్ధన్‌రెడ్డి, చిత్రంలో ఆదాల, విక్రమ్‌రెడ్డి, ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజారెడ్డి, మేరిగ, ఖలీల్

నెల్లూరు (దర్గామిట్ట): కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన మరుసటి రోజు నుంచే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై విచక్షణారహితంగా దాడులు, ఆస్తుల విధ్వంసాలు జరుగుతున్నాయని, ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక కూడా జరుగుతుండడం దారుణమని, ప్రతి కార్యకర్తకు అండగా నిలిచే విధంగా అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, అభ్యర్థులతో పాటు ఎమ్మెల్సీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కాకాణి గోవర్ధన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 40 శాతం మేర ఓట్లు వేసి ప్రజలు అండగా నిలిచారని, మా కోసం నాయకులు, కార్యకర్తలు ఎంతగానో శ్రమించారని, వారికి అండగా నిలిచేందుకు ముందుంటామన్నారు. నెలలో రెండు పర్యాయాలు అన్ని నియోజకవర్గాల్లో పర్యటించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ఆయా నియోజకవర్గాల్లో కార్యకర్తలు, నాయకులకు ఏమైనా నష్టం కలిగినా, కష్టం వచ్చినా అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, ఆస్తుల ధ్వంసం జరుగుతున్నాయని, వీటన్నింటిని అడ్డుకునేందుకు సమష్టిగా నిలిచి పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మాజీ సీఎం, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమకు ఎన్నో పదవులు ఇచ్చారని, రెండు సార్లు ప్రజాప్రతినిధులుగా గెలిచిన వారు కూడా ఉన్నారని, కార్యకర్తలు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా నిలవాల్సిన గురుతర బాధ్యత మాపై ఉందన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఈ రోజు బాధ్యతలు స్వీకరించిందని, వారికి అభినందనలు తెలుపుతున్నామన్నా రు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. శనివారం మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో నెల్లూరురూరల్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారని, వారికి భరోసా కల్పించేందుకు ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి విక్రమ్‌రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, పార్టీ నేతలు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

- మంత్రి నారాయణ



బాధితురాలికి చెక్కును అందజేస్తున్న మంత్రి నారాయణ

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని రంగనాయకులపేటలోని బర్మాషెల్‌గుంటలో అగ్నిప్రమాద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం మంత్రి అగ్నిప్రమాద బాధితులను పరామర్శించారు. ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన 15 కుటుంబాలకు రూ.లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లు కోల్పోయిన వారికి టిడ్కో ఇళ్లలో తాత్కాలిక నివాసం ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాధిత కుటుంబాలకు త్వరలో ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు తన సొంత నిధుల నుంచి ప్రమాదం జరిగిన వెంటనే రూ.15 వేలు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మరో రూ.15 వేలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎం హరినారాయణన్, మున్సిపల్ కమిషనర్ వికాస్‌మర్మత్, ఆర్డీఓ మాలోల, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరీ వ్యవహారంలో నలుగురు సస్పెన్షన్

- ఇద్దరు టౌన్‌ప్లానింగ్ అధికారులు
- మరో ఇద్దరు సచివాలయ వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ కార్యదర్శులు
- విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ వికాస్‌మర్మత్



నగర పాలక సంస్థ కార్యాలయ భవనం

నెల్లూరు (బారకాసు): నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యవహారంలో ఉచ్చు బిగిసింది. నలుగురిని సస్పెండ్ చేస్తూ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో ఇద్దరు టౌన్‌ప్లానింగ్ అధికారులతో పాటు మరో ఇద్దరు సచివాలయ వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ కార్యదర్శులున్నారు. నగర పాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ విభాగంలో టీపీఓగా విధులు నిర్వర్తిస్తున్న బి.ప్రవీణ్, ఎం.దేవేంద్ర, 12, 24వ డివిజన్ల సచివాలయాల వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ కార్యదర్శులుగా విధులు నిర్వర్తిస్తున్న పి.నాగేంద్రబాబు, కె.కార్తీక్‌మాలవ్యలు కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయింది. దీంతో ఈ నలుగురిని బాధ్యులుగా గుర్తించి విధుల నుంచి తొలగిస్తూ చర్యలు చేపట్టారు. ఆరోపణలపై వివరణ కోరుతూ ఆ నలుగురికి గతంలో కమిషనర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అందుకు వారు అందించిన వివరణ సంతృప్తికరంగా లేదని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సస్పెన్షన్‌కు గురైన నలుగురితో పాటు ఆరోపణలపై ఎల్‌టీపీ దిలీప్‌కుమార్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఎల్‌టీపీ నుంచి రాతపూర్వకంగా వివరణ అందుకున్నాక తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ముందస్తు విచారణలో నెల్లూరు నగర పాలక సంస్థ గత కమిషనర్ హరిత సంతకాలను సైతం ఫోర్జరీ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిపై విజిలెన్స్ విభాగం ద్వారా విచారణకు రాష్ట్ర డీజీ విజిలెన్స్ వారిని విచారించి తగు నివేదికలను అందించమని కోరుతూ వారికి లేఖ ద్వారా కోరామని కమిషనర్ తెలియజేశారు. కాగా టీపీఓ ప్రవీణ్ స్థానంలో ఇన్‌చార్జిగా దశయ్య, దేవేంద్ర స్థానంలో ప్రకాష్‌బాబులను నియమించినట్లు కమిషనర్ ప్రకటించారు.

ప్రజలకు ఏ కష్టం వచ్చినా రెడ్‌క్రాస్ ఆదుకుంటుంది

- అగ్నిప్రమాద బాధితులకు సాయం



అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసర వస్తువులు, బియ్యం, వంట సామగ్రి అందజేస్తున్న ఎమ్మెల్సీ, రెడ్‌క్రాస్ చైర్మన్ చంద్రశేఖరరెడ్డి

నెల్లూరు (వీఆర్సీసెంటర్): జిల్లాలోని ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా తామున్నామంటూ ముందుకొచ్చి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆదుకుంటుందని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. నగరంలోని పాతచెక్ పోస్టు వద్ద ఉన్న బర్మాషెల్‌గుంట ప్రాంతంలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు శుక్రవారం సాయంత్రం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, వంటసామగ్రిని అందజేశారు. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బర్మాషెల్‌గుంట ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంలో బాధితుల పరిస్థితి దారుణంగా ఉందని, అగ్ని ప్రమాదంలో బాధితులు సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్‌క్రాస్ తరఫున నిత్యావసర వస్తువులు, టార్పాలిన్ పట్టలు, హైజీన్‌కిట్స్, వంటసామగ్రి, దుప్పట్లు, బియ్యం, అందజేశామన్నారు. బాధితులకు రెడ్‌క్రాస్ నుంచి మరింత సాయం అందజేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, ఎంసీ సభ్యులు మలిరెడ్డి కోటారెడ్డి, దాసరి రాజేంద్రప్రసాద్, గునుపాటి ప్రసాద్‌రెడ్డి, చామర్తి జనార్దనరాజు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ తిప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కన్వీనర్లు వెంకురెడ్డి, షేక్ పర్వీన్, ప్రవీణ్, సెక్రటరీ మస్తానయ్య, ప్రిన్సిపల్ గురునాథం, రెడ్‌క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెంగమాంబ బ్రహ్మోత్సవాలకు రారండి


ప్రత్యేకాలంకరణలో వెంగమాంబ దంపతులు

- ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు..
- ఏర్పాట్లు చేస్తున్న వ్యవస్థాపక ధర్మకర్తల మండలి, అధికారులు
- లక్షలాదిగా తరలిరానున్న భక్తులు
- ప్రత్యేక బస్సులు నడవనున్న ఆర్టీసీ

దుత్తలూరు: మండలంలోని నర్రవాడలో ఉన్న వెంగమాంబ పేరంటాలు దేవస్థానంలో ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ప్రతి ఏటా జ్యేష్టమాసం పౌర్ణమి తర్వాత వచ్చే ఆదివారం నుంచి గురువారం వరకు ఈ ఉత్సవాలు జరగడం ఆనవాయితీగా వస్తోంది. దీనికి రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు లక్షలాదిగా తరలివస్తారు. వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల మండలి, దేవదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జీవనోపాధి కోసం ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు వలస వెళ్లిన వారు ఉత్సవాలను తిలకించేందుకు వస్తున్నారు.



వెంగమాంబ దేవస్థానం

కార్యక్రమాలిలా..

ఐదురోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు 23న జరిగే నిలుపుతో ప్రారంభమవుతాయి. అదేరోజు సంతానం లేని మహిళలు అమ్మవారి ముందు వర పడతారు. 24న గ్రామోత్సవం, 25న గ్రామోత్సవం, 26న ఉదయం కల్యాణోత్సవం, పసుపు, కుంకుమ ఉత్సవం, రాత్రి ప్రధాన ఉత్సవంతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. చివరిరోజైన 27వ తేదీన పొంగళ్లు, ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలు ఉత్సవాలకే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

ఎంతో నమ్మకం

వలసవాసుల ఆరాధ్య దైవంగా పేరొందిన వెంగమాంబ దయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని భక్తుల విశ్వాసం. ఆలయంలో ఇచ్చే నగదును తమ వ్యాపారాల్లో పెట్టుబడిగా పెడితే అధిక లాభాలు వస్తాయనేది ప్రగాఢ నమ్మకం. దీంతో దాని కోసం పోటీ పడుతుంటారు. పలు జిల్లాలు, రాష్ట్రాల్లో వెంగమాంబ పేరుపైనే హోటళ్లు, వ్యాపార సంస్థలు నిర్వహిస్తుంటారు.

వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు వచ్చి వెంగమాంబను దర్శించుకోనున్నారు. ఆర్టీసీ అధికారులు వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పటిష్ట బందోబస్తు కోసం పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. భక్తుల దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్లు పెడుతున్నారు.

ఏర్పాట్లు చేస్తున్నాం



వెంగమాంబ బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. వారి కోసం తాగునీరు, వైద్య సదుపాయం కల్పిస్తున్నాం. పారిశుద్ధ్యం ప్రత్యేక దృష్టి సారించాం. అమ్మవారి దర్శనానికి వచ్చేవారికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నాం. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని ఉత్సవాలను విజయవంతం చేస్తాం.

– వెట్టిగుంట ఉషశ్రీ, ఆలయ ఈఓ

ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం




గతం నుంచి వస్తున్న ఆచారాల ప్రకారమే అమ్మవారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నాం. ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అమ్మవారి కల్యాణం తదితర కార్యక్రమాలు వైభవంగా జరుపుతాం. అమ్మవారికి సంబంధించి ప్రతి కార్యక్రమం ఆమె పుట్టినిల్లయిన వడ్డిపాళెంలోని రేణుకా ఎల్లమ్మ గుడినుంచే ప్రారంభమవుతాయి.

– బెల్లంకొండ పెదభద్రయ్య, ఆలయ ఉప ప్రధాన అర్చకులు

ఫోన్ పోయినా.. డేటా భద్రం


బాధితుడికి ఫోన్ అందజేస్తున్న ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ (ఫైల్)

నెల్లూరు(క్రైమ్): సెల్‌ఫోన్.. ప్రస్తుతం మనిషి జీవితంలో అత్యంత కీలకమైంది. చాలా పనులు దీనితో ముడిపడి ఉన్నాయి. నగదు చెల్లింపులు చేయాలన్నా.. ఏదైనా దరఖాస్తు చేయాలన్నా.. సమాచారం తెలుసుకోవాలన్నా ఫోన్‌పై ఆధారపడుతున్నారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన ఫోన్ చోరీకి గురైతే పరిస్థితి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. వాటిని వెతికి పెట్టడానికి జిల్లా పోలీసు యంత్రాగం ఇప్పటికే మొబైల్‌హంట్ సేవలను ఉపయోగిస్తుంటే.. కేంద్రం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ విధానం దీనికి మరింత చేయూతనిస్తోంది. దీని ద్వారా సెల్‌ఫోన్‌ను త్వరితగతిన గుర్తించే అవకాశంతోపాటుగా ఫోన్లో నిక్షిప్తమైన వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం కాకుండా బ్లాక్ చేయెచ్చు. ఈ సేవలనూ వినియోగించుకోవాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. మొబైల్ హంట్, సీఈఐఆర్ విధానాల ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు రూ.5.92 కోట్ల విలువచేసే 2,356 సెల్‌ఫోన్లను పోలీసులు రికవరీ చేసి బాధితులకు అందజేశారు.



సీఈఐఆర్ వెబ్‌సైట్

నమోదు ఇలా..



- కేంద్ర టెలికాం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రార్ (సీఈఐఆర్) విధానాన్ని ప్రవేశపెట్టింది.
- మొబైల్ పోగొట్టుకున్న బాధితులు తొలుత స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.
- అనంతరం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సీఈఐఆర్.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలి. అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టోలెన్ మొబైల్ లింక్‌పై క్లిక్ చేయాలి.
- పోయిన సెల్‌ఫోన్‌లోని నంబర్లు, ఐఎంఈఐ నంబర్లు, కంపెనీ పేరు, మోడల్, మొబైల్ కొనుగోలుకు సంబంధించిన బిల్లును అప్‌లోడ్ చేయాలి.
- మొబైల్ ఏ రోజు?, ఎక్కడ పోయింది?, ఏ రాష్ట్రం?, ఏ జిల్లా?, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి.
- వినియోగదారుని పేరు, చిరునామా, గుర్తింపు కార్డు (ఆధార్, పాన్, ఓటర్‌ఐడీ తదితర ప్రభుత్వ గుర్తింపు పొందినవి), ఈ మెయిల్ ఐడీ, ఓటీపీ కోసం మరో సెల్‌ఫోన్ నంబర్ తదితరాలను నమోదు చేయాలి.
- ఇదంతా పూర్తయిన తర్వాత ఒక ఐడీ నంబర్ వస్తుంది. దాని ఆధారంగా దర్యాప్తు ప్రక్రియతోపాటు మొబైల్ దొరికినా వివరాలు తెలుసుకోవచ్చు.
- మొబైల్ ఏ కంపెనీదైనా సీఈఐఆర్ విధానం దాన్ని పనిచేయకుండా చేస్తుంది. దీంతోపాటు కేసు ఛేదనలో పోలీసులకు ఉపయోగపడుతుంది.
- సెల్‌ఫోన్ దొరికిన తర్వాత బాధితుడు అదే వెబ్‌సైట్‌లోకి వెళ్లి అన్‌బ్లాక్/ఫౌండ్ మొబైల్ అనే లింక్‌పై క్లిక్ చేసి ఐడీ నమోదు చేయగానే ఫోన్ అన్‌బ్లాక్ అవుతుంది.

బాణసంచా పేలడంతో..

- నేలమట్టమైన గది
- తప్పిన ప్రమాదం



ఇందుకూరుపేట: మండలంలోని మైపాడులో పొలాల్లోని గదిలో ఉంచిన బాణసంచా పేలింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. స్థానికుల కథనం మేరకు.. కొందరు వ్యక్తులు బాణసంచా తయారీ చేసి విక్రయిస్తుంటారు. వీరు స్థానికంగా ఉన్న పొలాల్లోని గదిలో బాణసంచాను ఉంచారు. ఏమైందో కానీ శుక్రవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. సుమారు కిలో మీటరు వరకు వినిపించడంతో ఆ ప్రాంతవాసులు భయభ్రాంతులకు గురయ్యారు. ఘటనా స్థలం వద్దకు చేరుకుని చూడగా ఆ గది నేలమట్టమైంది. రాళ్లు దూరంగా పడి ఉన్నాయి. ఆ ప్రదేశం గ్రామానికి దూరంగా ఉండడం, ఈ సమయంలో పొలాలకు వెళ్లే వారు, పశువులు మేపే వారు లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.

భారతి సిమెంట్‌తో నిర్మాణ ప్రక్రియ వేగవంతం


బీమా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

దుత్తలూరు: భారతి అల్ట్రాఫాస్ట్ సిమెంట్ నాణ్యమైందని, దీని వల్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం అవుతుందని టెక్నికల్ ఆఫీసర్ జె.ఎల్లారెడ్డి తెలిపారు. భారతి సిమెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన దుత్తలూరులోని డీఎస్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో తాపీమేస్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అల్ట్రాఫాస్ట్ సిమెంట్ అత్యాధునిక టెక్నాలజీతో తయారైందని తెలిపారు. మార్కెట్‌లో లభించే ఇతర వాటితో పోలిస్తే అతి తక్కువ సమయంలో సెట్టింగ్ పూర్తవుతుందన్నారు. ముఖ్యంగా శ్లాబులు, సిమెంట్ పైపులు, ఇటుకల తయారీకి అల్ట్రాఫాస్ట్ సిమెంట్ సరైనదని చెప్పారు. వినియోగదారులకు ఉచిత సాంకేతిక సాయం అందజేస్తామన్నారు. అనంతరం తాపీమేస్త్రీలకు రూ.లక్ష విలువచేసే ప్రమాద బీమా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సేల్స్ ఆఫీసర్ కె.మణికుమార్, డీఎస్ ట్రేడర్స్ అధినేత దొంతిరెడ్డి ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆస్తులను ధ్వంసం చేయడం దుర్మార్గం

- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి


ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న గోవర్ధన్‌రెడ్డి

తోటపల్లిగూడూరు: ప్రత్యర్థి పార్టీ నాయకుల ఆస్తులను ధ్వంసం చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కోడూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత కావల్‌రెడ్డి రంగారెడ్డికి చెందిన ట్రాక్టర్, ఏయిరేటర్లు, ఇతర ఆక్వా సామగ్రిని గురువారం రాత్రి కాల్చి బూడిద చేశారు. ఈ విషయం తెలుసుకున్న కాకాణి శుక్రవారం ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా నిలుస్తామన్నారు. కోడూరులో జరిగిన ఘటనకు సంబంధించి పోలీస్ శాఖ సమగ్ర విచారణ జరిపి దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. లేని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు చిల్లకూరు సుధీర్‌రెడ్డి, ఉప్పల శంకరయ్యగౌడ్, కావల్‌రెడ్డి రవీంద్రరెడ్డి, కావల్‌రెడ్డి రంగారెడ్డి, కొడూరు దిలీప్‌రెడ్డి, కాల్తిరెడ్డి సుబ్రహ్మణ్యం, తూపిలి ఉదయ కుమార్‌రెడ్డి, చెరుకూరు శ్రీనివాసుల నాయుడు, మన్నె చిరంజీవులగౌడ్, పర్వతరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, ఆగాల శ్రీనివాసులురెడ్డి, దగ్గ సతీష్, పామంజి దుర్గ పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ (APCZMA)

ఆంధ్రప్రదేశ్ పర్యావరణ అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, పర్యావరణ భవన్, ఎ.పి.ఐ.ఐ.సి. కాలని రోడ్, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ-520007

ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన (ప్రకాశం జిల్లా సిజెడ్ఎంపిల యొక్క ఖరారు కొరకు)

కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నోటిఫికేషన్ జి.ఎస్.ఆర్.37(ఇ), తేది:18.01.2019కి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ తీరం పూర్తి విస్తర్ణ కొరకు కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను భారత ప్రభుత్వంచే ఆమోదించబడిన నేషనల్ సెంటర్ ఫర్ సస్టయినబుల్ కోస్టల్ మేనేజ్‌మెంట్ (NCSCM) చెన్నై వారు తయారుచేయడమైనది. ప్రాజెక్ట్ యొక్క సారాంశము మరియు జిల్లాకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ యొక్క వివరములు దిగువ తెలుపబడినది.

ప్రాజెక్టును ప్రతిపాదించిన వారు	ది మెంబర్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ (APCZMA), పర్యావరణ అడవులు & వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలనీ రోడ్డు, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ-520007
కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌కు సంబంధించిన వివరాలు పొందుపరచిన స్థానిక సంస్థలు మరియు కార్యాలయాలు	**ప్రకాశం జిల్లా** **సింగరాయకొండ మండలం:** పాకాల, సాసంపూడి & సింగరాయకొండ (పాకల) యు గ్రామాలు **కొత్తపట్నం మండలం:** అల్లూర్, ఈత ముక్కల, మదనూర్, రాజుపాలెం & పాదర్తి గ్రామాలు **టంగుటూరు మండలం:** అనంతవరం, టంగుటూరు, వెలగపూడి గ్రామాలు **జరుగుమిల్లి మండలం:** కె.బిట్రగుంట గ్రామం **నాగులుప్పలపాడు మండలం:** అమ్మనబ్రోలు & కనపర్తి గ్రామాలు **ఒంగోలు మండలం:** చేజర్ల, దేవరంపాడు & ఉలిచి గ్రామాలు **శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా** **ఉలవపాడు మండలం:** చాకిచర్ల & కారేడు గ్రామాలు **బాపట్ల జిల్లా** **చినగంజాం మండలం:** చినగంజాం, మోటుపల్లి, పెదగంజాం & పెదగంజాం(ఎ) గ్రామాలు
ప్రాజెక్టు పని వివరములు	ప్రకాశం జిల్లా యొక్క కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాను (CZMP) గురించి
ప్రజాభిప్రాయసేకరణ తేది, సమయం & స్థలం	30.07.2024 ఉ.11.00 గంటలకు బృందావన్ రిసార్ట్స్ దగ్గర, కొత్తపట్నం బీచ్, ప్రకాశం జిల్లా.

సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 2019 లోని అనుబంధం 4, పారా 6 ప్రకారం సిజెడ్ఎంపి ఖరారు నిమిత్తం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించబడుతుంది. సదరు ప్రకాశం జిల్లా యొక్క సిజెడ్ఎంపి ముసాయిదా ప్రచారం కొరకు ఆంధ్రప్రదేశ్ కోస్టల్ మేనేజ్‌మెంట్ అథారిటీ వారి వెబ్‌సైట్ అనగా http://apczma.ap.gov.in/UI/home.aspx నందు ప్రచురించబడినది. సదరు సిజెడ్ఎంపి యొక్క ముసాయిదా మరియు ఎగ్జిక్యూటివ్ సమ్మరీ (తెలుగు మరియు ఆంగ్ల భాషలలో) దిగువ కార్యాలయాలలో పొందుపరచడమైనది.

1) ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇఎఫ్ఎస్ & టి శాఖ, సెక్రటేరియట్, మంగళగిరి
2) మెంబర్ సెక్రటరి వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, జామక్ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, ఎపిఐఐసి కాలనీ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ.
3) మెంబర్ సెక్రటరి వారి కార్యాలయం, ఎపిసిజెడ్ఎంఎ, గురునానక్ కాలనీ, విజయవాడ.
4) జాయింట్ డైరెక్టర్(లు) వారి కార్యాలయం, పర్యావరణ, అడవులు & వాతావరణమార్పుల మంత్రిత్వ శాఖ, ఇంటిగ్రేటెడ్ రీజనల్ కార్యాలయం, గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ.
5) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ కార్యాలయం, విజయవాడ.
6) కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, ప్రకాశం జిల్లా.
7) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, జిల్లా పరిషత్, ప్రకాశం జిల్లా.
8) జిల్లా పంచాయితి ఆఫీసర్ వారి కార్యాలయం, ప్రకాశం జిల్లా.
9) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్, ప్రకాశం జిల్లా.
10) డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, ప్రకాశం జిల్లా.
11) రెవిన్యూ డివిజనల్ అధికారి, ఒంగోలు రెవిన్యూ డివిజన్, ప్రకాశం జిల్లా.
12) ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఒంగోలు జిల్లా.
13) జిల్లా మత్స్యశాఖ అధికారి, మత్స్యశాఖ, ఒంగోలు జిల్లా.
14) ప్రాంతీయ కార్యాలయం-ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ఒంగోలు.
15) కమీషనర్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ప్రకాశం జిల్లా.
16) తహశీల్దారు సింగరాయకొండ, కొత్తపట్నం, టంగుటూరు, జరుగుమిల్లి, నాగులుప్పలపాడు & ఒంగోలు మండలాలు, ప్రకాశం జిల్లా.
17) తహశీల్దారు ఉలవపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు, నెల్లూరు జిల్లా.
18) తహశీల్దారు చినగంజాం మండలం, బాపట్ల జిల్లా.
19) ఎంపిడిఓ, సింగరాయకొండ, కొత్తపట్నం, టంగుటూరు, జరుగుమిల్లి, నాగులుప్పలపాడు & ఒంగోలు మండలాలు, ప్రకాశం జిల్లా.
20) ఎంపిడిఓ, ఉలవపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
21) ఎంపిడిఓ, చినగంజాం మండలం, బాపట్ల జిల్లా.
22) పైన తెలిపిన అన్ని గ్రామ సచివాలయాలు

ప్రభావిత ప్రాంతాలలోని సంస్థలు / శాఖలు / స్థానిక కమ్యూనిటీలు / ప్రజలు / ఎన్‌జిఓలు తదితరులు సిజెడ్ఎంపి ముసాయిదా పై తమ అభిప్రాయాలు, సూచనలు, అభ్యంతరాలు ఏవైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించిన 30 రోజులలోగా తెలుగు లేదా ఆంగ్ల భాషలలో మెంబర్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ (APCZMA), ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలని రోడ్డు, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ-520007 వారికి వ్రాతపూర్వకంగా పోస్టు ద్వారా లేదా apczma2016@gmail.com ఈ మెయిల్ ద్వారా లేదా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి యొక్క దిగువ సంతకందారుకు నేరు విధంగా పోస్టు ద్వారా లేదా ఈ మెయిల్ roongl-ee1@apach.gov.in ద్వారా పంపవచ్చును మరియు / లేదా పైన తెలిపిన తేదీన, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు, అభ్యంతరాలు తెలుపవచ్చును.

ప్రదేశం: ఒంగోలు
తేది:21-06-2024

సం/- ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు
మెంబర్‌సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ, విజయవాడ-520007 వారి తరఫున

మాజీ ఎమ్మెల్యే బుర్రాకు మాతృవియోగం


లక్ష్మమ్మ (ఫైల్)

కందుకూరు: మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాతృమూర్తి బుర్రా లక్ష్మమ్మ (80) శుక్రవారం కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యల కారణంగా ఆమె తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. శనివారం బుర్రా స్వగ్రామం టంగుటూరు మండలం శివపురంలోని ఇంటి వద్ద అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బుర్రా కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

24న డీకేడబ్ల్యూలో జాబ్‌మేళా

నెల్లూరు(టౌన్): నెల్లూరు డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో ఈ నెల 24న జేకేసీ, ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ గిరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఈ సంవత్సరం డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. చెన్నై, శ్రీసిటీలోని పలు కంపెనీలు ఈ డ్రైవ్‌లో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు ధ్రువపత్రాలు, రెజ్యూమ్‌తో ఉదయం 9 గంటలకు హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాల కోసం 90306 65477 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 150
లేయర్ (లైవ్)	: 120
బ్రాయిలర్ చికెన్	: 264
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 294
లేయర్ చికెన్	: 204

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DIRECT FINAL YEAR

■**Last Chance:** 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-2130]

REAL ESTATE

FLAT FOR SALE

■**1585 Sqft 3BHK North East Corner** with Full wood work, Flat 310 for Sale, Rohita Paradise B-Block, Next to Girls Polytechnic, Opp. to Bollineni Hospital. Contact: 73869 13216. [N-1246009]

■నెల్లూరు, కరెంట్ ఆఫీస్ సెంటర్, బుల్లెట్ షోరూమ్ వెనుక రిత్విక్ ఎన్‌క్లేవ్‌లో కారుపార్కింగ్, ఉడ్ వర్క్ గల 3 బెడ్‌రూం హౌస్ (1490 Sft) అమ్మబడును. సంప్రదించండి: 94944 71908. [NA-620]

■నెల్లూరు వేదాయపాళెం రైల్వే స్టేషన్ రోడ్‌లో 2బెడ్‌రూమ్ కబోర్డ్స్, సీలింగ్, కార్ పార్కింగ్ వసతులు గల అపార్ట్‌మెంట్ అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 79898 22048. [NA-2660]

LAND FOR SALE

■నార్త్‌రాజుపాళెం, నేషనల్ హైవే - 16కి ఆనుకొని ఉన్న 9 ఎకరముల పొలము అమ్మబడును. వివరములకు సంప్రదించండి. సెల్: 99499 21853, 93908 45455. [NA-23543]

LEASE / RENT

■స్కూలు బిల్డింగ్ లీజు / అద్దెకి. నెల్లూరు నగరం, మిలటరీ కాలనీ, కొండాయపాళెం రైల్వే గేట్ దగ్గర ఉన్న S.A.స్కూలు (రక్షణ సైన్యం స్కూల్) బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్లో సుమారుగా 20x15 Sft. సైజు 4 రూములు,1st ఫ్లోర్‌లో 10x10Sft 2చిన్న రూములు, 40x12 Sft రేకుల షెడ్డు & 9 అంకణముల ఖాళీ స్థలము ఉన్న భవనము ప్రభుత్వ ప్రైవేట్ ఆఫీసులకు, స్కూల్స్‌కి, గోడౌన్స్‌కి అన్ని కమర్షియల్ అవసరాలకి సంస్థ నియమ నిబంధనలు ప్రకారం లీజు/అద్దెకి ఇవ్వబడును. సంప్ర: 92994 59255. [NA-11128]

TO-LET

■మన నెల్లూరు నగరం, దర్గామిట్ట, GT రోడ్డు ఫేసింగ్ కలిగి ఫుల్ ఫర్నిచర్‌తో వెంటనే ఉపయోగించుటకు రెడీగా రెస్టారెంట్ అద్దెకు ఇవ్వబడును. కావలసిన వారు సంప్ర: 74166 65251. [N-1246175]

■నెల్లూరు, ధనలక్ష్మీపురం నారాయణ ఐఐటి క్యాంపస్, కలివెలపాలెంరోడ్ దగ్గరలో గల ఇండిపెండెంట్ 2BHK నూతన భవనం. రూ: 10,500/-బాడుగకుకలదు.సంప్ర.8179122241. [NA-23513]

WANTED

■**Wanted Teachers to Teach Social** 8-10 Classes. Attractive Salary. Further Details Contact : 86392 64235, 89858 50824. [NA-11130]

■**B.Tech, BE, Diploma (EEE, ECE, Mechanical)** Fresh Female Candidates having Knowledge in MS Office, CAD and Handling Projects at Field. 9150061325, 7842015550. [NA-6479]

■**Wanted Teachers to Teach Maths** and Hindi Subject 2 to 6 Classes Salary Rs:10,000/- to 12,000/-. Contact Number: 84998 16075. [NA-11134]

■**Wanted Soft Skill Professionals or** MBA Graduates to Teach Spoken English in School and Hindi Teahers to Teach 9th, 10th Classes. Contact: 91775 52514. [NA-6473]

■**Wanted Female Telecallers For Pvt,** Ltd Company. Qlf: Inter, Salary: 10K+Incentives, Address: Near Subbareddy Stadium, Nellore. Cell : 9505613274, 80999 90788. [NA-6474]

■**Wanted Teachers (F) for PS & HS Phy** & Eng (M/F) with min 2yrs Experience. Contact:SMMI EM High School. Venkateswara Puram, NLR. Cell : 93923 31472. [NA-6464]

■**Wanted Teachers for Primary, Pre-**Primary & High School. Ladies are preferable. Salary : 15,000/-. Further Details Contact : 81850 06373. [NA-6478]

■**Wanted Requirement** Office Assistants, Co-ordinators (Female) @ Reputed Software Training Company in Nellore. Qlf: B.Tech, M.C.A, M.Sc & Any Degree, Good Communication Skills. Cell : 79898 95387, 89858 38512. [NA-11132]

■ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రం హోం వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం 15-20 వేలు. కాల్/ వాట్సప్ చేయగలరు. సంప్ర. సెల్ : 95026 15217 [M-1185223]

■ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రం హోమ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15-25 వేలు, మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. 79934 59404. [M-1185224]

■ప్రముఖనిధి బ్యాంకు నందు పని చేయుటకు అసిస్టెంట్ మేనేజర్స్, అకౌంటెంట్స్ & ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 70750 34267. [N-1246119]

■ఆన్‌లైన్ & జిరాక్స్ సెంటర్ యందు పని చేయుటకు పు/స్త్రీ కావలెను. Qlf: Computer Knowledge. Salary : 10,000 to 15,000. VRC Center, Nellore. Contact: 7799514388. [N-1246177]

■మెడికల్‌షాపులో పని చేయుటకు ఫ్రెషర్స్ లేదా అనుభవం గల కౌంటర్ సేల్స్ స్టాఫ్, క్యాషియర్, డెలివరీ చేయుటకు స్టాఫ్ కావలెను. ఆకర్షణీయ జీతం. సంప్రదించండి: 96185 39314. [NA-640]

■నెల్లూరు, మాగుంట లేఅవుట్‌లోని మా సంస్థలోని ఆఫీసులో పని చేయుటకు (ప్యాకింగ్ & టెలికాలింగ్) మహిళ కావలెను. వివరములకు సంప్రదించండి: 88850 13222. [NA-11133]

■ప్రముఖ బంగారు సంస్థ నందు ఫీల్డ్ మీద పని చేయుటకు Degree/Diploma గల Fresh / Exp. Male Candidates కావలెను. ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్రదించండి: 91500 61325, 91500 11538. [NA-6480]

■నెల్లూరులోని ప్రముఖ రెస్టారెంట్‌లో పని చేయుటకు లేడీ క్యాషియర్, అకౌంటెంట్, కెప్టెన్లు, స్టీవార్డులు, సప్లయర్లు కావలెను. వివరములకు సంప్రదించండి: 98666 11467. [NA-6481]

■నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల IOC పెట్రోలు బంకులో పని చేయుటకు యువతి / యువకులు నైట్ డ్యూటీకి యువకులు కావలెను. వివరములకు సంప్రదించండి: 95501 89885. [NA-6468]

■నెల్లూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ లీడర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం/ఇన్సెంటివ్స్‌కలదు.9652667237, 9849002009. [NA-23542]

■నెల్లూరులోని ప్రముఖ ఆయిల్ ఫ్యాక్టరీలో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. జీ: 17,000. 12గం॥డ్యూటీ,ఫ్రీ రూం + మెస్ సౌకర్యం కలదు. Q:10th P/F.Age: 20-45Yrs. Ph:9959444086. [NA-23540]

LOST

I, SHAIK MALLIKUDDIN S/o. SHAIK RABBANI, Residing at D.No.26-14-572, Masjid Street, Kondayapalem, Nakkalagunta, Nellore - 524004, SPSR Nellore Dt, AP. I have lost my Original INTERMEDIATE MEMORANDUM OF MARKS CERTIFICATE (Regd No. 1806223673) While walkin in Xerox at Aravind Nagar to Kondayapalem for xerox copies on the way in Nellore. If any found please inform at the above address or Cell : 6301623067

■శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్: కొండాయపాళెం గేట్ ఎదురువీధి, నెల్లూరు. సంప్రదించండి: 88855 67277, 89850 48177. [NA-6463]

■మా బ్రాంచ్‌లలో ఇంటర్ డిగ్రీ గల మంచి వాక్ చాతుర్యం ఎక్స్‌పీరియన్స్ ఉన్న లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం టాలెంట్‌ని బట్టి. నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 93983 81768. [NA-6475]

■హౌస్‌కీపింగ్ బాయ్స్, రూమ్ సర్వీస్ బాయ్స్ మా హోటల్‌లో పని చేసేందుకు కావలెను. సంప్రదించండి:హోటల్ అభిరాం,ఆఛారి వీధి, నెల్లూరు. సెల్: 93984 95405. [NA-2658]

■మా బైక్ షోరూం నందు పని చేయుటకు మెకానిక్స్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కనీసం 2 నుండి 3 సంవత్సరాల అనుభవం ఉండవలెను. ఆకర్షణీయ జీతం.9392175115, 93921 85115. [NA-630]

■హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం జీ:18K. ఫోన్: 9640258899/9640468899 [H-799894]

■కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీ/ పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000,ఫ్రీరూం+భోజనం.HYD. 6309020999 [HA-273]

■తిరుపతిలో ప్రముఖల ఇంటిలో వంట పని చేయుటకు లేడీ వంట మనిషి కావలెను. ఫుల్ టైం ఇంట్లోనే ఉండవలెను. 3 పిల్లలను చూసుకోవాలి రూం & ఫుడ్ ప్రొవైడ్ చేయబడును. ఆసక్తి గల స్త్రీలు సంప్ర: చదువుకున్న వాళ్ళకి ప్రాధాన్యత. జీ: 12,000 to 15,000. 7981595922. [T-2131]

■నలంద CBSE స్కూల్, గాయత్రినగర్, కావలి నందు పని చేయుటకు ప్రైమరీ & హైస్కూల్ అన్ని సబ్జెక్టులకు టీచర్లు మరియు వాచ్‌మెన్లు, సెక్యూరిటీ గార్డ్స్, ఆయాలు కావలెను. మంచి జీతం, ఉచిత భోజన వసతి కల్పించబడును. వివరాలకు వెంటనే సంప్రదించండి. సెల్ : 99498 49758, 87900 27909, 91210 24992, 96181 52478. [N-1246118]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.